ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
శనివారం | 06 ఏప్రిల్, 2024 | పేజీలు : 07

## బాబు జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం కరీంనగర్‌లోని మంచిర్యాల చౌరస్తాలో ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, డిఆర్‌వో పవన్ కుమార్, ఆర్డీవో కె.మహేశ్వర్, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ నాగార్జున, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ నతానియల్, మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, డీఆర్డీవో శ్రీధర్, కలెక్టరేట్ ఏవో సుధాకర్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌ఎ అయ్యారు.. ప్రజా సేవ మరిచారు

**ప్రజాపక్షం/మంచిర్యాల ప్రతినిధి :** మంచిర్యాల నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధుల తీరు పూర్తిగా మారింది. గత ఎన్నికల ముందు ఒకరు అధికారం పీఠం కోసం తాపత్రయ పడి చలి వేంద్రాలు, అంబలి పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేస్తే.. మరొక్కరు వరుస విజయాల కోసం పోటీ పడి నియోజకవర్గంలో పెరుగన్నం పంపిణీ చేస్తూ సేవా కార్యక్రమాలు చేపట్టారు. అంబలి పంపిణీతో ఒకరు, పెరుగన్నంతో మరొక్కరు మంచిర్యాల నియోజకవర్గంలో వేసవి కాలంలో అనేక చోట్ల కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు ఉపశమనం కల్పించడం కోసం సేవ చేస్తున్నామని చెప్పిన నాయకులు ఇప్పుడు మచ్చుకు కూడా కనిపించడం లేదు. ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ నాయకులు, ప్రస్తుత మంచిర్యాల ఎంఎల్‌ఎ కొక్కిరాల ప్రేమ్ సాగర్ ప్రతి వేసవిలో నియోజవకర్గంలోని ముఖ్య కూడల్లలో, ప్రధాన చౌరస్తాలలో చలి వేంద్రాలతో పాటు, అంబలి పంపిణీ కార్యక్రమాలు చేపట్టి అధికారం ఉన్న లేకున్న ప్రజా సేవా కార్యక్రమం ముఖ్యమని తెలిపారు. నియోజకవర్గంలో వరుస విజయాలతో అధికారంలో ఉన్న మంచిర్యాల మాజీ ఎంఎల్‌ఎ సైతం ఎన్నికల ముందు పెరుగన్నం పంపిణీ చేసి ప్రజా సేవ తప్ప మరే ఇతర ప్రతిఫలం ఆశించడం లేదని, సేవలో ముందుండడం తన నైజం అని తెలిపిన ఎన్నికల్లో ఓటమిపాలైన అనంతరం సేవా కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు.

**ఓట్ల కోసమే ట్రస్ట్‌ల ఏర్పాటు..?**

ఎన్నికల్లో ప్రజల నుండి ఓట్లు దండుకోవడానికి రాజకీయ పార్టీల నాయకులు వారి కుటుంబ సభ్యుల పేర్లతో ట్రస్టులు ఏర్పాటు చేసి ఎన్నికల ముందు ప్రజలకు సేవ చేసి ఓట్లు దండుకుంటున్నారని నియోజకవర్గ ప్రజలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. స్వంత ప్రయోజనాల కోసమే నాయకులుపండ్లు,కూరగాయలతో పాటు నీడనిచ్చే మొక్కలను పెంచి సంరక్షిస్తున్నారు.హరిత మండల దిశగా అధికారులు కృషి చేస్తున్నారు.

ఫోటో (రాజబాపు,పంచాయతీ కార్యదర్శి,కుంటాల)

మూడు పూటల నీళ్లు పట్టిస్తున్నాంః రాజబాపు,పంచాయతీ కార్యదర్శి నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకుంటున్నాం.ప్రతిరోజు మొక్కలకు నీళ్లు పట్టిస్తున్నాం.మొక్కల సంరక్షణ పై గ్రామంలో ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నాం.

ఫోటో(గట్టుపల్లి నవీన్,ఏపీవో,కుంటాల)

పచ్చదనంపైప్రత్యేకదృష్టిః గట్టుపల్లి నవీన్ ఏపీవో,కుంటాల మండలంలోని 15 నర్సరీల్లో 1 లక్ష 95వేల మొక్కలను పెంచుతున్నాం. మొక్కలు ఎండిపోకుండావాటిపైగ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేయించాం.ఊరూరా పచ్చదనం పెంపొందించేందుకు కృషి చేస్తున్నాం.

## పచ్చదనమే లక్ష్యంగా.. మొక్కలకు రక్షణగా చర్యలు...

**ప్రజాపక్షం/కుంటాలః** పర్యావరణ పరిరక్షణ కోసం గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హరితహారం కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టింది. ఊరూరా పచ్చదనం పరిచేలా చర్యలు చేపట్టింది.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు శాయశక్తులా కృషి చేస్తున్నారు.

**..పచ్చదనం పై అడుగులు...**

మండలంలోని పదో విడత హరితహారం కార్యక్రమాన్ని అధికారులు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా పదిహేను గ్రామ పంచాయతీలను 15 నర్సరీలను ఏర్పాటు చేశారు. నర్సరీలలో ఉన్న మొక్కలను బాధ్యత యుతంగా పెంచి సంరక్షించి పచ్చదనం పెంపొందించేలా కృషి చేస్తున్నారు. మొక్కలు ఎండిపోకుండా. నర్సరీల్లో మొక్కల పై భాగాన నిలువ నీడ కోసం చలువ పందిళ్లు(గీన్ మ్యాట్స్) ఏర్పాటు చేయించారు. ఇందుకోసం ప్రతి నర్సరీకి రూ. 3వేలు వెచించారు. ఉదయం, మధ్యాహ్నం,సాయంత్రం వేళల్లో మొక్కలకు నీటిని పట్టిస్తున్నారు.రహదారికి ఇరువైపులా, దేవాలయాలు, మసీదులు, కళాశాలలు, పాఠశాలలు, ప్రభుత్వ మైదానాలలో మొక్కలు నాటించేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. నర్సరీలలో పూలు,

తరువాయి 7లో



## కలిసికట్టుగా అభివృద్ధికి కృషి చేద్దాం..



**ప్రజాపక్షం/కుంటాలః** గ్రామాల అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలని అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సూచించారు. మండలంలోని ఓల గ్రామం లో శుక్రవారం నర్సరీ, వ్యవసాయ గిడ్డంగి తో పాటు మిషన్ భగీరథ పథకాలను పర్యవేక్షించారు. ఎండాకాంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండాచర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అప్కా గజ్జరాం, పి ఆర్, డి. ఈ సురేష్, ఎంపీడీఓ అబ్దుల్ రహాం, ఏ పి వో గట్టుపల్లి నవీన్, పంచాయతీ కార్యదర్శి యోగేష్ తదితరులు పాల్గొన్నారు.



**గోదాం పనులు పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్**

**లక్ష్మ ణచాందః** మండలంలోని బోరిగామ లోని గోదాంను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పరిశీలించారు. వెహింగ్ మిషిన్, ఇతర పనులను వెంటనే పూర్తీ చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, కాంట్రాక్టర్ జగన్మోహన్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## తుక్కుగూడ బహిరంగ సభను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/ధర్మపురిః** తుక్కుగూడలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరగనున్న బహిరంగ సభకు ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ధర్మపురి ఎమ్మెల్యేగా, రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా పదవీ బాద్యతలు చేపట్టిన తరువాత శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రప్రథమ మీడియా ప్రతినిధుల సమావేశంలో లక్ష్మ ణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల వాగ్దానాల క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పదవీ బాద్యతలు స్వీకరించిన 48గంటలలోపే అమలుకు శ్రీకారం చుట్టడం జరిగిందని, మిగిలినవి దశల వారీగా అమలు చేస్తానని స్పష్టం చేశారు. గత ప్రభుత్వహాయాంలో నిర్మించిన మేడిగడ్డ పిల్లర్లు కుంగడం, నీటి నిలువ అవకాశాలు మృగ్యం కావడం, ఫలితంగా నీరు సముద్రం పాలు కావడం అనూహ్య పరిణామమని, వర్షాభావ పరిస్థితుల్లో వర్షపాతం తక్కువగా నమోదు కావడం శ్రీరాం సాగర్, ఎల్లంపల్లిలో నీటి మట్టం తక్కువగా ఉండడం వల్ల రైతులకు సాగునీరు అందించే విషయంలో కొంత సమస్యలు ఏర్పడడం జరుగుతుందన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు నీరు అందించక రైతులను మోసం చేసింది మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ మాత్రమేనని స్పష్టం చేశారు. పిసిసి సభ్యులు ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దినేష్, దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, సభ్యులు మొగిలి నాయకులు వేముల రాజేష్, సింహరాజు ప్రసాద్, ఇతర నేతలు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన ఎస్ఐ శ్రావణ్ కుమార్

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : నిత్యం విధి నిర్వహణలో క్షణం తీరిక లేకుండా ఉన్నప్పటికీ హృదయాన్ని కదిలించే సన్నివేశాలు కళ్ళ ముందు కనపడినప్పుడు హృదయం చలించి సేవ కార్యక్రమాలలో పోలీసులు సైతం ముందుంటున్నారు, పోలీసులు. విధి నిర్వహణలో అసాంఘిక శక్తుల పట్ల కఠినంగా వ్యవహరించిన తాము మానవత్వాన్ని చాటుతామని చెప్పే సంఘటనలు కో కొల్లలు ఉన్నాయి, యువతను ప్రోత్సహించడం పోలీస్ ఉద్యోగాలలో రాణించేలా శిక్షణను అందించడం.. యువత వివిధ క్రీడా రంగాలలో వారి ఆసక్తి ప్రకారం ప్రోత్సాహాన్ని అందించడం చెడు మార్గం పట్టకుండా ఉద్యోగ ఉపాధి అవకాశాలలో రాణించేలా తర్ఫీదు అందించడం నేటి పోలీసుల ఔదార్యానికి నిదర్శనం. సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ లో నూతనంగా విధులు చేపట్టిన ఎస్సై శ్రావణ్ కుమార్ వచ్చిన కొద్ది రోజులకే మండలంలోని కాట్నపల్లి గ్రామానికి చెందిన హన్సిక ఇటీవల దుబ్బపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది, కూలి పని చేసుకుని జీవించే వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని చూసి చలించిపోయిన ఎస్సై శ్రావణ్ కుమార్ శుక్రవారం మృతురాలి కుటుంబానికి క్వింటాల్ బియ్యము ను అందించారు , అనంతరం మాట్లాడుతూ హన్సిక సోదరుడు ఆదిత్య ఆర్థిక పరిస్థితులలో విద్యను కొనసాగించకపోవడంతో తిరిగి తను చదువుకునేంతవరకు చదివిస్తానని హామీ ఇచ్చారు, అలాగే యువత చెడు మార్గం పట్టకుండా సేవా కార్యక్రమాలలో ముందుంటూ ఉద్యోగ ఉపాధి అవకాశాలలో రాణించాలని అన్నారు, యువతకు మార్గదర్శకంగా నిలిచి వివిధ రంగాలలో రాణించేందుకు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు, ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ తిరుపతి , తాళ్లపల్లి మనోజ్ గౌడ్, కల్వల శ్రీనివాస్, మృతురాలి కుటుంబ సభ్యులు , గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ



ప్రజాపక్షం/ముత్తారం: మండలంలోని ఓడేడు,అడవి శ్రీరాంపూర్,ముత్తారం గ్రామాలతో పాటు తదితర గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ కూలీలకు ఎంపీడీవో లలిత ఆదేశాల మేరకు ముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అమరేందర్ రావు ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వేసవికాలంలో కూలీలకు వడదెబ్బ, అస్వస్థతకు గురికాకుండా ప్రభుత్వం ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీకి శ్రీకారం చుట్టడం హర్షనీయమన్నారు. దీనిని కూలీలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వాయిస్ ప్యాకెట్ ఒక లీటర్ నీటిలో ప్యాకెట్లను కలుపుకొని తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు శశికళ, జ్యోత్స్న, సుజాత, సరిత, విజయలక్ష్మి, జయ, రాజేశ్వరి, రజిత, కల్పన, లత, సంధ్య, స్వప్న, విజయ, సరిత, జ్యోతి తోపాటు ఉపాధి హామీ కూలీలు తోపాటు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ప్రజాపక్షం/దండేపల్లి: దండేపల్లి మండలం చింతపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం వివో అధ్యక్షురాలు అక్కల మల్లక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఏ వెంకటలక్ష్మి , ఐకెపి సభ్యురాలు గొర్ల స్వప్న, పింగిలి శ్రీలత, హమాలి సంఘం నాయకులు మేడిశెట్టి మల్లేష్, జెట్టి సత్యం, గొడ్డేటి రాజన్న, బొంద్ల లచ్చన్న, రైతులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవ వేడుకలు

ప్రజాపక్షం /ముత్తారం : అంగరంగ వైభవంగా శ్రీ కోదండ రామాలయ ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం బ్రహ్మోత్సవ వేడుకలు సందర్భంగా సీత రామచంద్రస్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోదండ రామాలయంలో ఉదయం తొమ్మిది గంటలకు విశ్వక్సె వారాధనం, పుణ్యావచనం, రక్షాబంధనం, స్వామి వారి కళ్యాణం ,అగగోష్టి కార్యక్రమాలు శ్రీనివాసచార్యులు పురోహితులచే వేదమంత్రాలు నడుమ వైభవీతంగా శ్రీ కోదండ రామాలయం కమిటీ, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో కన్నుల పండుగగా బ్రహ్మోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ కోదండ రామాలయం ఆలయ కమిటీ సభ్యులు, మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి, ఆలయ కమిటీ సభ్యులు రమేష్ , సారయ్య, రాజబాబు, రవి, సదానందం, రాకేష్, మధునయ్య తోపాటు గ్రామ మాజీ సర్పంచ్ అత్తె లలిత చంద్రమౌళి, ఎంపీటీసీలు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, పలు పార్టీల నాయకులు, హనుమాన్ భక్తులు తోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## రంజాన్ సందర్భంగా నిరుపేద కుటుంబానికి రేషన్ సరుకుల పంపిణీ



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : రంజాన్ మాసం పురస్కరించుకొని శుక్రవారం రోజున స్థానిక సున్ని బరేల్వి ఆర్గనైజేషన్ S.B.O. రామగుండం మరియు నురాని యూత్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి రేషన్ సరుకులు మరియు నూతన వస్త్రాలు అందజేయడం జరిగిందని సభ్యులు తెలిపారు.స్థానిక సప్తగిరి కాలనీ కు చెందిన షేక్ జానీ మియా మూడు సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతుండగా ఇల్లు గడవడం చాలా కష్టంగా ఉందని ఈ విషయం తమ దృష్టికి రాగా SBO టీం మెంబర్స్ కలిసి స్థానిక రామగుండం కార్పొరేటర్ ఖాజా సనావుద్దీన్ చేతుల మీదిగా అందజేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌బిఓటీం మరియు నురాని యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉగాది నూతన సంవత్సర కాలసూచిక ఆవిష్కరణ

ప్రజాపక్షం/కాగజ్‌నగర్ : కాగజ్ నగర్ పట్టణంలోని ఓల్డ్ కాలనీలోని శ్రీ ఉమామహేశ్వర మార్కండేయ దేవాలయంలో పట్టణ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నూతన శ్రీ క్రోధ నామ సంవత్సర ఉగాది (2024/25) కాల సూచికను పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు దాసరి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కొంగ సంపత్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ముందుగా ఆలయ అర్చకులు పరికిపండ్ల కరుణాకర్ ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘ ఉపాధ్యక్షులు వంగరి రవి కుమార్, పొట్లబత్తిని సదానందం, నల్ల కృష్ణ, గౌరవ సలహాదారులు బంక వీరయ్య, గాదె వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సామల విశ్వేశ్వర్ రావ్, ప్రచార కార్యదర్శులు బింగి వేణుగోపాల్, ఎక్కలదేవి వెంకటరాములు, వార్డ్ ఇంచార్జ్‌లు చిందం అశోక్, వాసాల తిరుపతి, మాచర్ల శ్రీనివాస్, ఈగ రాజేష్, దాసరి నాగరాణి, గుల్లపల్లి లత, పద్మశాలి కులబాంధవులు పాల్గొన్నారు.



## వేసవి కాలంలో మంచినీటి సమస్యలకు తావులేదు



ప్రజాపక్షం/సుల్తానాబాద్: వేసవికాలంలో ప్రజలకు తాగునీటికి ఎలాంటి సమస్యలకు తావు లేకుండా మానేరులో అదనంగా మరమ్మత్తు చేయించిన మోటార్లు బిగించి నీరు అందిస్తున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు అన్నారు. శుక్రవారం మండలంలోని గట్టెపల్లి మానేరు వాగులో అదనంగా మరమ్మత్తు చేయించిన మోటార్లను బిగించి ఎండకాలంలో నీటికి ఇబ్బందులు లేకుండా నిరంతరం నీరు అందించే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు, ప్రజలు ఎవరు త్రాగు నీటికి ఇబ్బందులు ఎదుర్కోవద్దనే సంకల్పంతోనే స్వయంగా వాగులోకి వచ్చి పరిశీలిస్తున్నామని తెలిపారు, అలాగే కాలనీలలో ఎక్కడ ఇలాంటి సమస్యలు ఉన్న వెంటనే స్పందించి వాటిని సరిచేస్తున్నామని పైప్ లైన్ లీకేజీలు ఉన్న త్వరితగతిన పూర్తి చేపడుతున్నామని తెలిపారు, ఎండాకాలంలో ఇబ్బందులు లేకుండా చూడమే లక్ష్యంగా పాలకవర్గంతో కలసి పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బందితో పాటు గట్టెపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల రిటైర్డ్ మెంట్ జీవో రద్దు చేయాలి

ప్రజాపక్షం/కోరుట్ల: అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ రిటైర్డ్ మెంట్ బెనిఫిట్స్ పై వచ్చిన జీవో లో టీచర్స్‌కు 1లక్ష, ఆయాలకు 50వేలు ఇస్తున్నట్లు ఆర్డర్‌ను తెలంగాణ ప్రభుత్వం ఇవ్వడం దురదృష్టకరమని ఏఐటియుసి అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ రాష్ట్ర అధ్యక్షురాలు సాయిశ్వరి అన్నారు. 40 ఏండ్ల పాటు తక్కువ వేతనంతో గొడ్డు చాకిరీ చేపించి వయసు మీదపడిన వృద్ధాప్యంలో అనారోగ్యంతో బాధపడే సందర్భంగా లక్ష యాభైవేలు ముష్టి వేసినట్లు ఇచ్చి చేతులు దులుపుకోవడం బాధ్యత రాహిత్యమన్నారు. తక్షణమే జీవోను రద్దు చేయాలని రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్10 లక్షల, టీచర్లకు 5లక్షలు ఆయాకు ఇవ్వాలని పెన్షన్ ప్రతినెల 5వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## పజలకు వైద్య సేవలు అందించడమే స్వర్శ ఫౌండేషన్ లక్ష్యం

ప్రజాపక్షం/కాగజ్‌నగర్‌రూరల్ : మారుమూల గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందించడమే స్పర్శ ఫౌండేషన్ లక్ష్యమని సిర్పూర్ పేపర్ మిల్లు చీఫ్ మేనేజర్ రమేష్ రావు అన్నారు. శుక్రవారం కాగజ్ నగర్ మండలం లోని నాగంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని గువ్వలగూడ గ్రామంలో స్పర్శ ఫౌండేషన్, సిర్పూర్ పేపర్ మిల్లు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మిల్లు చీఫ్ మేనేజర్ రమేష్ రావు మాట్లాడుతూ వాతావరణం మార్పుల వల్ల కలిగే వ్యాధుల కోసం ప్రత్యేకంగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. మారుమూల గ్రామాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించడమే స్పర్శ ఫౌండేషన్ లక్ష్యం అని, వైద్య సేవలను గ్రామ ప్రజలు అందరూ తప్పకుండా ఉపయోగించుకోవాలని తెలిపారు. వైద్య శిబిరంలో డాక్టర్ బాను ప్రకాష్, పేపర్ మిల్లు వైద్య సిబ్బంది గ్రామంలోని ప్రజలకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిల్లు ప్రతినిధులు తుమ్మ రమేష్, సదాశివ, అశోక్ కుమార్, గ్రామ స్పెషల్ ఆఫీసర్, మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, మిల్లు హాస్పిటల్ సిబ్బంది, సిస్టర్ రేఖా, శ్రీవాణి, తస్నీరు విజయ్, ఆశా వర్కర్లు ప్రమీల, రజిత గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిక



ప్రజాపక్షం/మంథని: మంథని నియోజకవర్గ బీసీ ఫెడరేషన్ కులాల సమితి కన్వీనర్, పూసల సంఘం నాయకులు కావేటి సమ్మయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రు రమసురేష్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రచార కమిటి చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్, టౌన్ అధ్యక్షుడు పోలు శివ, మున్సిపల్ వైస్ చైర్మన్ సీపతి బానయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పక్షుల కోసం నీటి కుండల ఏర్పాటు



ప్రజాపక్షం/కోరుట్ల: జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మీన్ భాషా , మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని కోరుట్ల పట్టణంలో శుక్రవారం డివైడర్ మధ్యలో పక్షుల కోసం చల్లని నీటి కుండలను , పశువులు, మేకలు, గొర్రెలు, ఇతర జంతువుల కోసం కల్లూర్ రోడ్‌లో, ఐలాపూర్ రోడ్‌లో, వేములవాడ రోడ్‌లో మెట్‌పల్లి రోడ్డులని నీటితొట్లెలను ఏర్పాటు చేశారు.

## కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధిగా కోల ప్రభాకర్



ప్రజాపక్షం/గంగాధర: చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన న్యాయవాది కోల ప్రభాకర్‌ను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ జిల్లా అధికార ప్రతినిధిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన శాయశక్తులా కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయ సాధనలో ముందుంటాం

## ఓట్ల కోసమే ఎస్సీ బీసీలను కాంగ్రెస్ వాడుకుంటోంది

**ప్రజాపక్షం/మంథని:** బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం త్యాగాలు చేసిన మహనీయుల ఆశయ సాధనలో బీఆర్ఎస్ పార్టీతో పాటు తాము ముందుంటామని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. దేశ మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా పట్టణంలోని జగ్జీవన్‌రాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల త్యాగాలు, స్ఫూర్తి, చరిత్ర ప్రజలు అర్థం చేసుకున్నా రాజకీయంగా ఎదిగిన నాయకులకుమాత్రం అర్థం కావడం లేదని ఆయన వాపోయారు. మూడు ఓట్లు లేని ఒక కుటుంబానికి వత్తాసు పలుకుతూ బానిసలుగా మిగిలి పోతున్నారని అన్నారు. బానిసత్వంలో మునిగిపోయిన వారి విముక్తి కోసం బహుజనుల రాజ్యాధికారం కోసం నియోజకవర్గంలో తమ పోరాటం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. అయితే ఆనాటి నుంచి ఈనాటి వరకు అంబేద్కర్‌ను అవమానించిన కాంగ్రెస్ పాలకులు దళితులను వాడుకుని అందలం ఎక్కుతున్నారని అన్నారు. ఓట్ల కోసం ఎస్సీలు, బీసీలను వాడుకుంటున్నారని, గత ఏడాది మహనీయుల మాసం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులతో కమిటీలు వేయించి జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా గలాటా సృష్టించారని, తామే విగ్రహం ఏర్పాటు చేస్తే తమనే అక్కడి నుంచి వెళ్లి పోవాలంటూ రాద్ధాంతం చేశారని అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం మహనీయులను అగౌరపర్చడమే అలవాటుగా చేసుకున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్, ఎంపీటీసీ పెగడ శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షుడు కొండ రవీందర్, నాయకులు తగరం శంకర్‌లాల్, ఎరుకల రవి, మంథని లక్ష్మణ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ఏనుగు దాడి బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/పెంచికల్ పేట్ :** ఏనుగు దాడిలో మరణించిన పెంచికల్ పేట్ మండల కొండపల్లి గ్రామానికి చెందిన కారు పోషం కుటుంబాన్ని కాంగ్రెస్ సిర్పూర్ నియోజకవర్గ ఇంచార్జి రావి శ్రీనివాస్ శుక్రవారం పరామర్శించి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధిత మంత్రి దృష్టికి తీసుకువెళ్లి వెంటనే బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున 10 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా తోపాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్ అనిల్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వార్ల తిరుపతి, మండల మాజీ సర్పంచి ఉపాసి సంజీవ్, మండల అధ్యక్షులు బోయార్ బందు మండల యూత్ అధ్యక్షులు ఏలకరి లచ్చన్న, ఎస్‌టి సెల్ అధ్యక్షులు సుంకే తిరుపతి, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గాయత్రి & పి.జి. కళాశాలలో క్యాంపస్ డ్రైవ్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి డిగ్రీ & పీజీ కళాశాలలో శుక్రవారం క్యాంపస్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. గాయత్రి కళాశాలలో చదువుతున్న తృతీయ సంవత్సరం విద్యార్థులు,పూర్వ విద్యార్థులు జాబ్ మేళాకు హాజరు కావడం జరిగింది. 5 ప్రముఖ కంపెనీలైన విప్రో, ఎమ్మెస్ వి టెక్నాలజీస్ , జీకే సాఫ్ట్ సొల్యూషన్స్, టీం లీజ్ డిజిటల్ మరియు యన్నిక్ టెక్ కంపెనీలు పాల్గొనడం జరిగింది. విద్యార్థులకు 3 రౌండ్స్ టైపింగ్, గ్రూప్ డిస్కషన్ , హెచ్ఆర్ రౌండ్ నిర్వహించడం జరిగింది.205 మంది విద్యార్థులు ఇంటర్వ్యూలో పాల్గొనడం జరిగింది. ఇందులో 86 మంది విద్యార్థులు(విప్రో05, ఎమ్మెస్ వి టెక్నాలజీస్11, జీకే సాఫ్ట్ సొల్యూషన్స్45, టీం లీజ్ డిజిటల్20 మరియు యన్నిక్ టెక్ 05) కంపెనీలో సెలెక్ట్ కావడం జరిగింది. ఉద్యోగ అవకాశాలు సాధించిన విద్యార్థులను కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్ గారు అభినందిస్తూ నియామక పత్రాలు అందజేశారు.మా కళాశాలలో చదివే విద్యార్థులకు చదువుతో పాటు ఉద్యోగ అవకాశాలు సాధించడానికి అన్ని రకాలైన నైపుణ్యాలు ఇస్తున్నామని ,ప్రతి సంవత్సరం క్యాంపస్ డ్రైవ్ ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు.ఈ అవకాశం విద్యార్థులు సద్వినియోగం చేసుకొని జీవితంలో స్థిరపడాలని మంచి ఉన్నత స్థాయిలో ఉండాలని సూచించారు. ఈ క్యాంపస్ డ్రైవ్ లో వివిధ కంపెనీల హెచ్ ఆర్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జే.రవీందర్ కంప్యూటర్ డిపార్ట్మెంట్ లెక్చరర్స్ కె కుమార్, ఎంఏ సమద్, శారద మరియు లెక్చరర్స్ పాల్గొనడం జరిగింది.




# జన వికాస సేవలు అభినందనీయం

**ప్రజాపక్షం/హుజురాబాద్:** వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడం కోసం జన వికాస ఆధ్వర్యంలో జలదానం చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు జన వికాస నిర్వాహకులు తెలిపారు. హుజురాబాద్ మండలం చెల్పూర్ తోకలపల్లి గ్రామ ప్రధాన రహదారిలోని ఎస్‌బిఐ బ్యాంకు ఆవరణలో జన వికాస ఆధ్వర్యంలో సరిత శ్రీనివాస్ రెడ్డి, అంబాల కుమారస్వామిలు శుక్రవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మండల ఆర్ఎంపి, పిఎంపి వైద్యుల సంఘం అధ్యక్షులు పంజాల తిరుపతి మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా ప్రయాణికులు, బాటసారుల దాహార్తిని తీర్చడం కోసం చల్లని నీరును అందించేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు.

ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో ప్రజలు ఏవైనా అవసరాలు ఉంటే తప్ప బయటకు రావద్దన్నారు. ఎండలో ప్రయాణిస్తున్న ప్రజల చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలకు సేవలందించాలనే మంచి ఉద్దేశ్యంతో జన వికాస ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏరియా కో ఆర్డినేటర్ ఖాజాభీ, లీలావతి, రజిత, సరోజన, లావణ్య, సుల్తానా, జయబునిస మహిళలు పాల్గొన్నారు.




# వన్యప్రాణుల సంరక్షణకు.. నీటి సంపులు ఏర్పాటు



**ప్రజాపక్షం/ముత్తారం:** అటవీ ప్రాంతాల్లో జీవించే వన్య ప్రాణులు వేసవిలో నీటి కొరతతో ప్రాణాలు కొల్పోకూడదనే ఉద్దేశంతో అటవీశాఖ చర్యలు చేపట్టింది. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని దర్యాపూర్ అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల సంరక్షణ కోసం నీటి సంపులు ఏర్పాటు చేయడం జరిగిందని అటవీశాఖ సెక్షన్ అధికారి నర్సయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో నీటి కోసం జంతువులు సమీప పొలాల్లోనే నీటి వనరుల వద్దకు వచ్చిన క్రమంలో కొందరు వేటగాళ్లు వన్య ప్రాణులను వేటాడుతున్నారని, వేటగాళ్ల బారిన ఈ వన్య ప్రాణులు పడకుండ ఉండటానికి వాటి కోసం అటవీ ప్రాంతాల్లోనే ప్రత్యేక నీటి సంపులు ఏర్పాటు చేయడంతోపాటు, అటవీ ప్రాంతంలో భూమికోతకు గురికాకుండ భూసారాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో అటవీశాఖ పలు చర్యలు తీసుకుందని తెలిపారు. సహజ నీటి వనరులు లేని చోట నీటిని అందుబాటులో ఉంచే విధంగా నీటి కుంటలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# అణగారిన వర్గాల పోరాట యోధుడు జగ్జీవన్ రామ్



**ప్రజాపక్షం/యైటింక్లయిన్ కాలనీ :** స్థానిక ఏఐటియూసీ కార్యాలయంలో శుక్రవారం డి.హెచ్.పీఎస్ నాయకులు భారత ఉప ప్రధాని, డాక్టర్ బాబు జగ్జివన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఉదయం దళిత హక్కుల పోరాట సమితి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, పాల్గొన్న నాయకులు జగ్జివన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ బాబూజీగా ప్రఖ్యాతిగాంచిన ఆయన అంటరాని వారి శ్రేయస్సు కోరకు జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నమని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్.ప్రకాష్, ఇ.పుల్లయ్య, కె.రాజ రాత్నం, బుర్ర తిరుపతి, దినేష్, రమేష్ బాబు, పోచన్న, రాజేశం, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఖానాపూర్ మండల సర్వసభ్య సమావేశం

**ప్రజాపక్షం/ఖానాపూర్:** ఖానాపూర్ మండలం,సర్వసభ్య సమావేశం శనివారం జరుప తలపెట్టినట్లు, ఎంపీఓ చంద్రశేఖర్ తెలిపారు. ఈ సమావేశం ఆరువ తేదీన,స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో జరుగుతుందని,ఆయన తెలిపారు.దీనికి జడ్పిటిసి,ఎంపీటీసీ,సర్పంచులు,అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని తెలిపారు.

# కొమురం భీం విగ్రహ భూమి పూజ



**ప్రజాపక్షం/లోకేశ్వరం:** మండల కేంద్రంలో శుక్రవారం రోజున ఆదివాసీ నాయక్ పోడ్ సంఘ అధ్యక్షులు మురళి డాక్టర్ గంగాధర్,ఎంపీటీసీ జయసాగర్ రావు,విడిసి చైర్మన్ అంబకంటి శ్రీనివాస్ కొమురం భీమ్ విగ్రహ భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయక్ పోడ్ సంఘ పెద్దలు మాట్లాడుతూ కొమురం భీం జల్ జంగల్ జమీన్ నినాదంతో పోరాటాలు చేశారని నిజాం నిరంకుశ పాలనకు పోరాటాలు చేశారని ఆయన చేసిన మరిన్ని సేవలను గుర్తు చేస్తూ ఆయన చేసిన సేవలకు స్ఫూర్తికి నిదర్శనంగా విగ్రహం ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోడం శంకర్,బండారు సాయన్న,ప్రాశాంత్ జగదీష్,దత్తు,భోజన్న హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై శ్రావణ్ కుమార్‌కు సన్మానం

**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ పట్టణం లోని శ్రీ పెరిగిద్ద ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద గల శ్రీ ధర్మశాస్త్ర గోశాల ఫౌండేషన్ సభ్యులు శుక్రవారం సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి గోమాత ప్రతిమను అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గోశాల కు సంబంధించిన పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లగా వారు సానుకూలంగా స్పందించి అట్టి సమస్యలకు పరిష్కారానికి తమ వంతు సహకారాలు అందిస్తామని, మన హిందూ సాంప్రదాయాల్లో గోమాతకు ఎంతో ప్రాధాన్యత ఉందని, అటువంటి గోమాత ను కాపాడుకునే భాగంలో మా వంతు సహకారాలు అందిస్తామని అన్నారని తెలిపారు, ఈ కార్యక్రమంలో గోశాల వ్యవస్థాపక అధ్యక్షుడు బండారి సూర్య , తమన వేణి సతీష్ , కొమరవెల్లి శ్రీధర్, పూసాల శ్రీను, మినుపాల ప్రకాష్ రావు, దుగ్యాలసంతోష్ రావు,లెక్కలగంగాధర్, నూకరాందాస్ పాల్గొన్నారు.



# సెయింట్ మేరీస్ స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** సుల్తానాబాద్ పట్టణంలోని సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో హని కిడ్స్ కేజీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను తుమ్మ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులు సెంట్ ఆల్ ఫోన్స్ స్కూల్ ప్రిన్సిపాల్ ఫాథర్ టి. సంతోష్ హాజరయ్యి చిన్నారులకు గ్రాడ్యు యేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. కార్యకమంలో ముందుగా గ్రాడ్యు యేషన్ పొందేటప్పుడు ధరించే ప్రత్యేక దుస్తులను చిన్నారులకు ధరింపచేసి బ్యాండ్ మేళాలతో కేజీ సెక్షన్ నుండి ప్రైమరీ స్కూల్ వరకు అట్ట హాసంగా తీసుకొని వచ్చి ప్రత్యకంగా ఏర్పాటు చేసిన స్టేజీ వద్ద సన్మానించి గ్రాడుయేషన్ సర్టిఫికెట్లు ఫాథర్ టి. సంతోష్ అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఫాథర్ టీ.సంతోష్ మాట్లాడుతూ ముందుగా తల్లిదండ్రులు తమ పిల్లలను ఓపికతో తీసుకొచ్చినందుకు అభినందించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఫాథర్ వినయ్ లతో పాటు కేజీ సెక్షన్ టీచర్లు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, ఆయాలు, చిన్నారుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలు అమలులో కాంగ్రెస్ సర్కారు విఫలం

ఇబిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి ఆద్వర్యంలో రైతు దీక్ష నిర్వహించారు. ఈ సంధర్భంగా సింగిరెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 4 నెలలు గడుస్తున్న రైతులకు ఇచ్చిన ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. ఎన్నికలకు ముందు డిసెంబర్ 9వ తేదీన రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ ఇప్పటివరకు ఊసేలేదన్నారు. రాష్ట్రంలో వరి పంటకు 500 రూపాయల బోనస్ ప్రకటించి ఇవ్వలేదన్నారు. రైతులను ఓట్ల కోసం వాడుకుని ఇప్పుడు ఎన్నికల కోడ్ అని మభ్యపెడుతున్నార



న్నారు. అకాల వర్షాలకు ఎకరాకు రూ.10వేలు అందిస్తామన్న ప్రకటించినా ఇప్పటిరకు పరిహారం అందలేదన్నారు. పెట్టుబడి పెరిగిన నేపథ్యంలో ఎకరాకు రూ.25వేల నష్టపరిరం అందించాలని డిమాండ్ చేశారు. రైతుభరోసా కింద ఇస్తామన్న రూ.15లు నాన్చకుండా ఇవ్వాలన్నారు. బిజెపి పార్లమెంట్ ఎన్నికల అధికారి గుర్రాల చంద్రశేఖర్ ,జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, ఉప్పర రమేష్, గురుకుంట్ల సాంబయ్య, ఆరెల్లి శ్రీనివాస్, ఎండి షఫీ ఖాన్, మట్ట పవన్ రెడ్డి, మురహరి శంకర్, జంగం సమ్మయ్య, బండి రాజు, ఇంగిలె రమేష్, రామంచ సంపత్, తిప్పారపు విజయ్, చల్ల జగన్‌రెడ్డి, కమ్మగోని అజయ్, మహారాజు విశ్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆద్వర్యంలో రైతు దీక్ష



**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట పట్టణం అధ్యక్షుడు జీడి మల్లేష్ నివాసంలో రైతు దీక్ష నిర్వహించారు. ఈ సంధర్భంగా మల్లేష్ మాట్లాడుతూ రైతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని, ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు ఆశించిన స్థాయిలో గిట్టుబాటు ధర లభించడం లేదన్నారు. కొన్ని చోట్ల సరైన సమయంలో సాగు నీరు వదలకపోవడంతో పంటలు ఎండిపోయాయన్నారు. అకాల వర్షాలతో పంట నష్టం జరిగిందన్నారు. ఎకరాకు రూ.25వేల నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని కోరారు. ఆకుల రాజేందర్, కర్ర సంజీవరెడ్డి, కొండం రవీందర్ రెడ్డి, లింగంపల్లి శంకర్, పల్లపు రవి, ఠాగూర్ రాజేస్, ఇటికల స్వరూప, తూడి రవిచంద్రరెడ్డి, మేక సుధాకర్ రెడ్డి, బచ్చు శివకుమార్, ఠాగూర్ రాకేష్, కొండ్లె నాగేష్, బూరుగుపల్లి రామ్, రాచపల్లి ప్రశాంత్, ఉడుగుల రవికుమార్, గర్రెపల్లి నిరూపారాణి, ఇల్లందుల శ్రీనివాస్, నాగపూర్ విజయ్, మంతిని అశోక్, యాంసాని సమ్మయ్య, కనుమల లక్ష్మి, మైసయ్య, భాగ్య, కేశ సరూప తదితరులున్నారు.

## స్పాట్ విధులకు హాజరు కానీ 62 మంది స్పెషల్ అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:** జిల్లా కేంద్రంలోని సెయింట్ థామస్ పాఠశాలలో నిర్వహిస్తున్న ఎస్ఎస్సి పరీక్షల మూల్యాంకనం నందు విధులు కేటాయించబడ్డ స్పెషల్ అసిస్టెంట్లు 62 మంది ఇప్పటివరకు క్యాంపులో రిపోర్ట్ చేయలేదని ,వారికి షోకాజ్ నోటీసులు జారీ చేశామని జిల్లా విద్యాశాఖ జిల్లా క్యాంప్‌లో అధికారి డా.ఏ.రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఎస్సి పరీక్షల మూల్యాంకనానికి విధులకు హాజరుకాని 62 మంది స్పెషల్ అసిస్టెంట్లను గుర్తించామని,వీరికి ఈ రోజు షోకాజు నోటీసులు జారీ చేశామని ఆయన తెలిపారు.వీరు తప్పకుంగా రేపు ఉదయం 9గంటల లోపు మూల్యాంకన కేంద్రంలో హాజరు కావాలని,ఒకవేళ హాజరు కానిచో వేతనం కూడా నిలుపుదల చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.కావున మూల్యాంకన విధులు కేటాయించబడ్డ ప్రతి ఉపాధ్యాయుడు మూల్యాంకన కేంద్రంలో రిపోర్ట్ చేయాలని ఆయన సూచించారు.జిల్లాకు 1.41 లక్షల పేపర్‌లు వచ్చాయని ఆయన తెలిపారు. మూల్యాంకనం 13వ తేది వరకు కొనసాగుతుందని ఆయన తెలియజేశారు.

## రైతుల సమస్యలు తీర్చాలి

**ప్రజాపక్షం/శంకరపట్నం:** తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ డిమాండ్ చేశారు. శుక్రవారం బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రైతు సమస్యలపై ఒక రోజు దీక్ష చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా అనిల్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వంద రోజుల్లో నెరవేరుస్తామని మాట ఇచ్చి నేటికీ నెరవేర్చలేదన్నారు. రాష్ట్రంలో రైతులకు సాగునీరు లేక అల్లాడుతున్నారని, రైతుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అలువెలి సమ్మిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దండు కొమురయ్య, జిల్లా కార్యవర్గ



సభ్యుడు, జంగా జైపాల్, మండల ప్రధాన కార్యదర్శులు దాసారపు నరేందర్, కొయ్యడ అశోక్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు బిజిలి సారయ్య, ఓబిసి మోర్చ ప్రధాన కార్యదర్శి నిమ్మశెట్టి సంపత్, సీనియర్ నాయకులు దొంగల రాములు, చింతిరెడ్డి రాజిరెడ్డి, పల్లె శివారెడ్డి, బొజ్జ సాయి, బూత్ అధ్యక్షుడు బ్రాహ్మండ్లపల్లి రవీందర్, పెద్దాపురం సందీప్, బూత్ కమిటీ అధ్యక్షుడు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దూర ప్రాంతాల విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్‌రూరల్:** ఖమ్మం జిల్లా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని జర్మనీలో ఉన్నత ఉద్యోగంలో స్థిరపడిన సునీత శిష్యుడు చంద్రకాని లింగారావు తన కుమార్తె రీతిక్ష జన్మదినం సందర్భంగా బస్సు సౌకర్యం లేని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న చిన్న రాసపల్లి, దూర ప్రాంతం నుంచి పాఠశాలకు వస్తున్న ఇద్దరు బాలికలకు సైకిల్ ని బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా లింగారావు కుమార్తె రీతిక్షకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు శుభాకాంక్షలు శుభాశీస్సులు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఉన్నత స్థానంలో స్థిర పడటమే కాకుండా సేవా రంగంలో కూడా ముందుంటారని, బాలికల చదువులు ప్రోత్సహించడంలో ప్రతి ఒక్కరు ముందు ఉండాలని, సేవా



కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలని ప్రధానోపాధ్యాయులు సునీత తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, పోశం, కిరణ్, శివరాం, జితేంద్ర, లక్షణ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు లింగారావును అభినందించారు.

## తుక్కుగూడ బహిరంగ సభను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** రాబోయే లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోను విడుదల చేయనున్న సంధర్భంగా 10 లక్షల మందితో శనివారం తుక్కుగూడలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ లోక్‌సభ ఎన్నికల కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పిసిసి సమన్వ




యకర్త సుప్రభాతరావు పిలుపునిచ్చారు. డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీలు పాల్గొననున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ లోక్‌సభ అభ్యర్థిని గెలిపించడం కోసం జిల్లా మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ నేతృత్వంలో జిల్లా , కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్ ఆద్వర్యంలో ఈ నియోజకవర్గం నుంచి వెయ్యి మందిని తరలించడం కోసం బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి నాయకత్వంలో నగరం నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు సభకు హాజరుకావడానికి కార్లు ఏర్పాటు చేయబడునని తెలిపారు. సభ విజయవంతం కోసం నాయకులు, కార్యకర్తలు సమన్వయ పరుచుకుని సభలో మన నాయకులు చేయనున్న ప్రసంగాలను, అన్ని విషయాలను, పార్టీ కార్యకర్తలు ప్రజలకు చేరవేసేందుకు కృషి చేయాలని కోరారు. సమావేశంలో పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొరివి అరుణ్ కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రావణ్ నాయక్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎస్.కె.సిరాజ్ హుస్సేన్, కార్యదర్శి సిరికొండ శివ ప్రసాద్, నాయకులు కొట్టె ప్రభాకర్ తదితరులున్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిజెపి, బిఆర్ఎస్ కార్యకర్తలు



**ప్రజాపక్షం/వీణవంక:** వీణవంక మండల కేంద్రానికి చెందిన పలువురు బిజెపి, బిఆర్ఎస్‌లకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ నాయకుడు ఎండి సాహెబ్ హుస్సేన్ ఆద్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితెల ప్రణవ్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ప్రణవ్ ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేసే విధంగా కృషి చేయాలన్నారు. మొలుగూరి సదయ్య, ఈదునూరి, పైడికుమార్, ఎండీ సజ్జులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో దాసారపు రాజేశం, గొట్టె కుమారస్వామి, దాసారపు రమేష్, దాసారపు వెంకటేష్, దాసారపు సంతోష్, దాసారపు రాజు(తలారి), రేణిగుంట్ల రామస్వామి చేరారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేసిన కొమ్మిడి రాకేష్



**ప్రజాపక్షం/వీణవంక:** వీణవంక మండలం చల్లూరు గ్రామంలో గుర్రం రాజు మృతి చెందగా విషయం తెలుసుకున్న అతిథి డెవలపర్స్ అధినేత కొమ్మిడి రాకేష్ రెడ్డి తన అనుచరులను పంపించి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు తన వంతు సహాయంగా 50 కెజిల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాకేష్ రెడ్డి యువసైన్యం వ్యవస్థాపకుడు సతీష్, ప్రశాంత్, కర్ణాకర్, శ్రావణ్, అనిల్, గడ్డం కుమార్, ఎలవేని శ్యాంసుందర్, అంబాటి సతీష్, ఎండి సోయల్, ఎండి జావిద్, బొంగోని హరీష్, ఈదునూరు అనిల్ గ్రామస్థులున్నారు.

## ఎస్ఎస్ఎం స్కూలులో కరాటే బెల్టు, సర్టిఫికేట్లు ప్రధానం



**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎస్ఎస్ఎస్ఎం డిజి స్కూలులో ఒకినోవా స్కూల్ ఆఫ్ కరాటే శిక్షణ పొందిన విద్యార్థులకు చీఫ్ ఎక్సమినార్ మర్రిపెల్లి లింగయ్య ఆధ్వర్యంలో శుక్రవారం రోజున బెల్టులు, సర్టిఫికేట్లు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అనేగల్ల రాజేందర్ మాట్లాడుతూ విద్యతో ఆత్మ రక్షణ కొరకు కరాటే లాంటి విద్యలో ప్రావీణ్యం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే శిక్షకులు తిరుమల నరేష్, జిల్లా అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్, ఏ. కాంతారావు, నేరేళ్ల శ్రీనివాస్ చారి, బాపు, పిఈటి చందు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## రాజకీయాలపై ఉన్న ప్రేమ, రైతులపైలేదు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** జిల్లా కేంద్రంలో రైతు దీక్ష చేపట్టారు ఈ సందర్భంగా బిజేఎల్పి నేత మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంతి రేవంత్ రెడ్డికి రాజకీయాలపై ఉన్న ప్రేమ,రైతులపై లేదు. సర్కార్ కు ముందుచూపు లేకపోవడంతోనే పంటలు ఎండిపోయాయి అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతున్నా..సాగు నీరు, విద్యుత్ సరఫరా విషయంలో నిర్లక్ష్యం చేయడం వల్లే పంటలు ఎండుతున్నాయని అన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ ఇవ్వలేదు.పంటకు రూ 500 బోనస్ ఇవ్వలేదు,రూ15000 రైతు భరోసా సాయం ఇవ్వలేదు. కౌలు రైతులకు రూ 12000 సాయం ఇవ్వలేదు సాగు నీరు లేదు,సబ్సిడీలు లేవు.ఇప్పుడు పంటలు ఎండిపోతే పరిహారం ఇచ్చే దిక్కులేదు, రైతులకు వెంటనే పంట నష్టపరిహారం చెల్లించాలని, నీళ్లు అందక ఎండిపోయిన పొలాలను సర్వే చేయాలన్నారు.లేకుంటే ముఖ్యమంత్రి,మంత్రులు,కాంగ్రెస్ నేతలను ప్రజలు ఎక్కడికక్కడ నిలదీస్తారు.ఈ రైతు దీక్షలో ముధోల్‌ద ఎమ్మెల్యే రామారావు పటేల్,బిజేపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి



**జువ్వాడి బ్రదర్స్ ఆధ్వర్యంలో:** బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు విగ్రహనికి పూలమాల వేసి ఘన నివాళులుర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత దేశ నాలుగవ ఉప ప్రధానిగా పనిచేశరాని అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెషనల్ క్లాసెస్ అనే సంస్థను స్థాపించి కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మచ్చ కవిత, కోరుట్ల నియోజవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, పాల్గొన్నారు.

**కోరుట్ల పట్టణంలో:** పేట భాస్కర్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ వేడుకలు నిర్వహించారు. డా. బిఆర్ అంబేద్కర్ మాల, మాదిగ యువజన సంఘాల ఆధ్వర్యంలో ఇటీవల డాక్టరేట్ అవార్డు పొందిన సామాజిక ఉద్యమ నేత తెలంగాణ ప్రజా సంఘాల జేఏసి, అంబేద్కర్ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్‌కు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉయ్యాల నర్సయ్య, బలిజ రాజిరెడ్డి, పసుల కృష్ణ ప్రసాద్, ఉన్నారు.

**సి. ప్రభాకర గ్రంధాలయ కమిటీ ఆధ్వర్యంలో:** జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా గ్రంథాలయ అధ్యక్షులు చెన్న విశ్వనాథం అధ్యక్షతన ఆయన విగ్రహనికి పూలమాల వేసి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు సమీర్, గంగాధర్, తుక్కరామ్, నాగరాజ్, బాలే మారుతి పాల్గొన్నారు

# బాబు జాగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు

## పెద్దపలిలో



**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** కులరహిత సమాజం కోసం ది పాటుపడిన బడుగు బలహీన వర్గాల నేత బాబు దేశం మాజీ ఉప ప్రధాని దేశ స్వాతంత్రం కోసం సామజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత బాబూజీ జయంతి సందర్బంగా మహనీయుల ఆశయ సాధన సంఘము కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎలక్షన్ కోడ్ ఉన్నందున తమ సంఘం కార్యాలయంలో నిర్వహించినట్లు ఆ సంఘం వ్యవస్థపాక అధ్యక్షుడు బొంకురి కైలాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర జేఏసీ అధికార ప్రతినిధి ఉస్తాం శ్రీనివాస్ ముదిరాజ్, ఎం ఆర్ పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కొండ్రా శంకర్, ఏఎస్ ఎస్ ముఖ్య సలహాదరుడు జనగామ జనార్ధన్, , పాల్గొన్నారు.

## మంథనిలో



**ప్రజాపక్షం/మంథని:** దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రాం జయంతి వేడుకలను శుక్రవారం మంథనిలో బారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంథని పట్టణంలోని బాబు జగ్జీవన్‌రాం విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా జగ్జీవన్‌రాం దేశానికి చేసిన సేవలను కొనియాడారు. సుధీర్ఘ రాజకీయ అనుభవం కల్గిన జగ్జీవన్‌రాం సామాజిక వర్గానికి ఐకాన్‌గా నిలిచిన గొప్ప నాయకుడని అన్నారు. జగ్జీవన్‌రాం స్పూర్తితో యువత ఆదర్శంగా తీసుకుని దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శ సభ్యుడు సత్య ప్రకాశ్, మంథని టౌన్ ప్రెసిడెంట్ సబ్బని సంతోష్, నాయకులు బోగోజు శ్రీనివాస్, చిలువేరి సతీష్, లక్ష్మ ణ్, గురువేష్, రాజు, అశోక్, ప్రభాకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేరడిగొండలో

**ప్రజాపక్షం/నేరడిగొండః** అంబెద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నేరడిగొండ మండల కేంద్రం లోని గుత్పాల గ్రామంలో శుక్రవారం రోజున బాగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించి ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేరు పొందిన స్వాతంత్ర సమరయోధులు సంఘసంస్కర్త, పార్లమెంటులో 40 ఏళ్ల పాటుగా వివిధ పదవులు నిర్వహించిన వ్యక్తి అని కొనియడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు దావుల దినేష్ ప్రధాన కార్యదర్శి లింగపెల్లి సురేష్,కోశాధికారి ఉడుగుల అభిలాష్,కార్యదర్శిలు ఒడ్డెపల్లి సురేష్, చించు,రవి,గస్కంటి గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిర్పూర్ టి లో



**ప్రజాపక్షం/సిర్పూర్ టిః** సిర్పూర్ టి మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు ఎంపిడిఓ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంపిడిఓ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం స్వతంత్ర పోరాటంలో పాల్గొని, కాంగ్రెస్ పార్టీ హయాంలో ఉప ప్రధానిగా బాధ్యతలు చేపట్టి సమ సమాజ స్థాపనకై కృషిచేసిన వ్యక్తి స్వతంత్ర సమర యోధుడు అయిన జగ్జీవన్ రామ్ జీవిత చరిత్రని ప్రజలకు తెలుపాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ రాజకుమార్, నీలేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్ లో



**ప్రజాపక్షం /ఆసిఫాబాద్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం కొమురం భీం జిల్లా శాఖ కార్యాలయంలో యూనిట్ ఉపాధ్యక్షులు షిరాజ్ ఉల్ హక్ అధ్యక్షతన బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. మనిషి మనిషిగా గుర్తించబడాలని, కుల,జాతి,మత రహిత సమాజం ఏర్పడే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుర్రాల వెంకటేశ్వర్లు, చిలుకూరి పద్మ, కోమటిపెల్లి లింగయ్య, పుల్లూరి కిష్టయ్య, సుభాష్ సింగ్, ఎ.గౌరక్క వరలక్ష్మి , చిలుకూరి ప్రభాకర్, యం. రాజేశ్వర్, జి.పోచన్న, యస్.నర్సయ్య, బి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నస్పూర్‌లో



**ప్రజాపక్షం/నస్పూర్ః** నస్పూర్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ చిట్యాల సతీష్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో ఆయన కీలక పాత్రను పోషించారని అన్నారు. వారి సేవలు మరువలేనియని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో



**ప్రజాపక్షం/కరీంనగరః** బాబు జగ్జీవన్‌రాం జయంతిని పురస్కరించుకుని మంచిర్యాల చౌరస్తాలో ఆయన విగ్రహానికి అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణ పల్లి యుగంధర్ ఆద్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడుతూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో చెంచాల మురళి, భాస్కర్, ప్రశాంత్య భూషణ్ పటేల్, త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందకుంటలో



బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సంధర్బంగా ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాకతీయ యూనివర్సిటీ లా కళాశాల విధ్యార్థి అన్నం ప్రవీణ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే నుంచి ఉప ప్రధానిగా దేశానికి గొప్ప సేవలందించిన చిరస్మరణీయుడు బాబు జగ్జీవన్‌రామ్ అని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు సారంగపాణి, తెలంగాణ విధ్యార్థి ఉద్యమ నాయకులు, ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

## శంకరపట్నంలో



భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శంకరపట్నం మండలంలో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జోగినిపల్లి అనుపమ రావు, సిబ్బంది, మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత ప్రజా సంఘాల ఆద్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ప్రసాద్, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం అంతడుపుల సతీష్, ప్రధాన కార్యదర్శి ఆరెపల్లి ఓదెలు, బొజ్జ రవి, సీనియర్ నాయకులు కనకం శంకర్, పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల గొంతుక బాబు జగ్జీవన్‌రామ్



**ప్రజాపక్షం/కరీంనగరః** ఏప్రిల్ 5 సమతా దివస్ బాబు జగ్జీవన్‌రాం 117వ జయంతి వేడుకల సంధర్బంగా ఎస్‌టియుటిఎస్, పిఈటిపిఏటిఎస్ నాయకుల ఆద్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధర్బంగా ఎస్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు శనిగరపు రవి మాట్లాడుతూ దళిత, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్నో పోరాటాలు చేసిన సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్‌రాం అని, ఆయన పోరాటాలు, సూచించిన మార్గాలు నేటి తరానికి ఆదర్శప్రాయంగా నిలుస్తాయన్నారు. పిఈటిపిఏటిఎస్ రాష్ట్ర బాద్యులు కొమురోజు కృష్ణ, అధ్యక్షుడు శ్రీనివాస్, పిటిపిఏటిఎస్ బాద్యులు సమ్మయ్య, వీరన్న తదితరులున్నారు.



**బార్ అసోసియేషన్ ఆద్వర్యంలో..**

కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణలో కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పివి రాజ్ కుమార్, బేతి మహేందర్ రెడ్డి ఆద్వర్యంలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రాం 115వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. పలువురు సీనియర్ న్యాయవాదులు పెంచాల ప్రభాకర్‌రావు, జక్కనపెల్లి గణేష్, జనగామ నరేష్, నర్సింహారెడ్డి, బార్ సోసియేషన్ సెక్రటరీ గుగులోతు బీమా, కోశాధికారి రామగిరి శ్రీనివాస్, పాల్గొన్నారు.

**జిల్లా కాంగ్రెస్ ఆద్వర్యంలో..**



స్వర్గీయ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంతో పాటు నగరంలోని సివిల్ హాస్పిటల్ చౌరస్తాలోని విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ కార్యాలయంలో చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం నగర కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగంపల్లి బాబు ఆద్వర్యంలో బాబు జగ్జీవన్‌రాం విగ్రహం వద్ద ఏర్పాటు చసిన కార్యక్రమానికి డిసిసి అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యానారయణ, పర్వతం మల్లేశం తదితరులున్నారు.

**ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం...**



తెలంగాణ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మీసాల మల్లిక్ మాట్లాడుతూ అస్పృశ్యత, అంటరానితనంతో తన బాల్యంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నా వెనుకడుగు వేయకుండా ఉన్నత లక్ష్యం కోసం చదువుకుని 28 సంవత్సరాల వయస్సులోనే బీహార్ రాష్ట్రం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై సమ సమాజ నిర్మాణానికి తన వంతు కృషి చేసిన మహోయోధుడని కొనియాడారు. కార్యక్రమంలో పొత్తూరి దేవదాస్ రాజేష్ న్నారు.

## జమ్మికుంటలో

**ప్రజాపక్షం/జమ్మికుంటః** జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం జగ్జీవన్‌రాం జయంతి వేడుకలను మున్సిపల్ మేనేజర్ భూపాల్‌రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 40 ఏళ్ల కాలంలో వివిధ మంత్రి పదవులు, అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ అంతడుపుల భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వాణి, జూనియర్ అసిస్టెంట్లు, హెల్త్ అసిస్టెంట్ మహేష్, బిల్ కలెక్టర్‌లు, పలువురు వార్డు ఆఫీసర్లు, మెప్మా సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్‌లో పలు నూతన నియామకాలు

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శుక్రవారం పలు నియామకాలు చేపట్టారు. చొప్పదండి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, న్యాయవాది కోల ప్రభాకర్‌ను జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా, కరీంనగర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నేత జమాలుద్దీన్‌ను జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే, డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులుగా నియమితులైన కోల ప్రభాకర్, సయ్యద్ జమాలుద్దీన్‌లు తమ నియామకం పట్ల జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, డిసిసి అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతిపక్ష పార్టీల నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలను తిప్పికొడతామని, కాంగ్రెస్ పథకాలను, సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరవేసే విధంగా కృషి చేస్తామని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా పార్టీకి ప్రజలకు మధ్య అనుసంధానకర్తలుగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు.



## మైనారిటీఫైనాన్స్‌చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఐపిఎంఆర్ సభ్యులు



**ప్రజాపక్షం/మంచిర్యాల :** తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ఫైనాన్స్ చైర్మన్ దీపక్ జాన్‌ను శుక్రవారం మంచిర్యాల జిల్లా ఐపిఎల్ జిల్లా పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు పాస్టర్ సామ్యేల్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్టియన్ కమ్యూనిటీకి సంబంధించి అనేక విషయాలు చర్చించామని, మంచిర్యాల జిల్లాకు ఆహ్వానించామని తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఆయన త్వరలోనే తప్పక జిల్లాకు వస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. క్రిస్టియన్ కమ్యూనిటీకి, పాస్టర్లకు ప్రభుత్వం నుండి రావాల్సిన పథకాలను, పాస్టర్లకు నెలవారి ఆదాయం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. క్రిస్టియన్ కమ్యూనిటీలో ఉన్న స్త్రీలకు కుట్టు మిషన్, చిన్న ఉపాధి పనులు చేసుకునే వారికి ఫైనాన్స్ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ కొండ్ర ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ పాస్టర్ సుధాకర్, ట్రెజరర్ పాస్టర్ జానియా కన్నూరి పాల్గొన్నారు.

లు మేడిషెట్టి మల్లేష్, జెట్టి సత్యం, గొడ్డేటి రాజన్న, బొండ్ల లచ్చన్న, రైతులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/వాంకిడి :** వాంకిడి మండలం లోని ఖిరిడి గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మైసమ్మ స్థలం వద్ద యూత్ అధ్యక్షులు వడ్లూరి గణేష్ జెండా ఆవిష్కరణ చేసి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి గ్రామ, కుల పెద్దలు గోగర్ల తిరుపతి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రభుత్వ లాంచనాలతో బాబు జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్, మాజీ ఉపసర్పంచ్ కొట్రంగె సాగర్, మాజీ కుల పెద్ద వడ్లురి చంద్రయ్య, రామయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రచార కార్యదర్శి వడ్లురి లింగమూర్తి, కెవిపిఎస్ మండల నాయకులు వడ్లురి వెంకటేష్, వడ్లూరి నగేష్, సోమయ్య, శంకర్, మహిళలు సునీత వైశాలి, శ్రీజ, పద్మ, కవిత, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యం

**ప్రజాపక్షం/జగిత్యాలరూరల్ :** జగిత్యాల రూరల్ మండలం చల్‌గల్ గ్రామంలోని బిఆర్ఎస్, బిజెపి నాయకులు నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ జగిత్యాల రూరల్ మండల అధ్యక్షుడు జున్ను రాజేందర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన 100 మంది నాయకులు, యువకులు చెట్‌పల్లి సత్తయ్య, చెట్పల్లి గంగారెడ్డి, పాలెపు గంగన్న, సిరిపురం రాకేష్, ఎం.డి. రఫీ, కోల రాజన్న, నారాయణ, వేల్పు రాములు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా చల్‌గల్ గ్రామంతో విడదీయరాని అనుబంధం ఉందన్నారు. చల్‌గల్ గ్రామ అభివృద్ధికి ఆది నుండి కృషి చేస్తున్నామని, ఇటీవల ముదగంపల్లి నుండి చెర్లపల్లికి సిసి రోడ్డు వేయించామని గుర్తు చేశారు.

**జీవన్ రెడ్డికి హనుమాన్ దీక్షాపరులు మద్దతు**



హనుమాన్ దీక్షాపరులు కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసి మద్దతు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో హనుమాన్ భక్తుడు జీవన్ రెడ్డి వెంట ఉంటామని భరోసా ఇచ్చారు. ఊరురా హనుమాన్ ఆలయాలను నిర్మించిన నిఖార్సైన హనుమాన్ భక్తుడు జీవన్ రెడ్డి అని కొనియాడారు. హనుమాన్ దీక్షాపరులు మద్దతు తెలపడంపై జీవన్‌రెడ్డి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రూరల్ మండల అధ్యక్షుడు జున్ను రాజేందర్, రూరల్ ఎంపిపి మహేష్, పాక్స్ వైస్ చైర్మన్ సురేందర్, మోరపెల్లి ఎంపిటిసి భూమరెడ్డి, మహేష్ తదితరులు ఉన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి బాబు జగ్జీవన్ రాం

**ప్రజాపక్షం/కోనరావుపేటః** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి భారత దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాం జయంతిని లంబాడీల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నరేష్ నాయక్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బాబు జగ్జీవన్ రాం ఎంతో కృషి చేశాడని గుర్తు చేశారు. షెడ్యూల్ కులాలు షెడ్యూల్ తెగల అభివృద్ధి కోసం పోరాడని, స్వాతంత్ర్యోద్యమంలో బాబు జగ్జీవన్ రాం చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు. దళితుల సాంస్కృతిక కుల గురువు అయిన గురు రవిదాస్ జయంతి ఉత్సవాలను రవిదాస్ సమ్మేళనాలు నిర్వహించారని సాంఘిక సంస్కరణ కోసం ఆల్ ఇండియా డిప్రెసెడ్ క్లాసెస్ లీగ్ సంఘాన్ని స్థాపించారని దళిత జాతి అభ్యున్నతికై ఆయన కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్ నాయక్, రాజు నాయక్, ప్రకాష్, గణేష్, మధు తదితరులు పాల్గొన్నారు.



## మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు పెంచాలి

**ప్రజాపక్షం/దిలావర్పూర్:** మండలంలోని డేగాం130,ఎం.ఎల్.డి,డబ్ల్యూ.యు.టి.పి మిషన్ భగీరథ వాటర్ ప్లాంట్ లో తెలంగాణ ప్రగతిశీల మిషన్ భగీరథ వర్కర్స్ యూనియన్(ఐ.ఎఫ్.టి.యు) ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఉదయం 9 గంటల నుండి విధులు బహిష్కరించి గేటు బయట బైఠాయించడం జరిగింది.ఈ గేట్ మీటింగ్ లో ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర కార్యదర్శి కే రాజన్న మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనాలు 26వేల రూపాయలు చెల్లించాలని తక్షణమే పిఎఫ్ అమలు చేయాలని మేఘ యాజమాన్యాన్ని,రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాత్రి అనక పగలనకా ఎండలు వానలు చలిలో విధులు నిర్వహిస్తుంటే వారి సమస్యలను పట్టించుకోవడంలో మిషన్ భగీరథ సిబ్బంది పూర్తిగా విఫలమైందని,వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ ను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. వర్కర్స్ వేతనాలు అతి తక్కువగా చెల్లిస్తున్నారని,12 గంటల పని విధానాన్ని రద్దుచేసి ఎనిమిది గంటల పని కొనసాగించాలని,పనికి తగ్గ వేతనాలు ఇవ్వకుండా కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు.ప్రభుత్వం మెగా యాజమాన్యం కార్మికులను,వెట్టి చాకిరి చేయించుకుంటుందని శ్రమ,దోపిడి హక్కులు కాలరాస్తున్నారని జీవోలు అమలు చేయకుండా కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విధులు బహిష్కరించి గేటు మీటింగ్ పెట్టడంతో డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ ప్రసాద్ డి.ఈ గణేష్ ఏఈ జ్ఞానేశ్వర్ దిగివచ్చి కార్మికులతో యూనియన్ సమక్షంలో చర్చలు జరిపిన పీఎఫ్ నెల రోజుల్లో అమలు చేస్తామని హెల్త్ కార్డులు మంజురు చేస్తామని సెలవులు ఇప్పిస్తామని వేతనాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు విధుల్లో చేరడం అయినది ఇచ్చిన హామీలను పరిష్కరించనేట్లయితే కార్మికులు మెరుపు సమ్మె చేస్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సాయినాథ్,దేవేందర్,పవన్ ముత్యం,సంతోష్త,భీమన్న తదితరులు పాల్గొన్నారు.




## ఎంఎల్ఏ అయ్యారు.. ప్రజా సేవ మరిచారు

(మొదటి పేజీ తరువాయి)

ట్రస్టులు ఏర్పాటు చేసి ప్రజలకు సేవ చేస్తున్నట్లు నటిస్తున్నారని, ట్రస్ట్ ఆధ్వర్యంలో అందించే సేవలకు రాజకీయ రంగు పూసి ఓట్లు అడగడం సహజంగా మారిందని పలువురు విమర్శిస్తున్నారు. గెలిచిన, ఓడిన ప్రజల పక్షాన నిలిచే నాయకులు కరువయ్యారని, ప్రతిఫలం లేకుండా రాజకీయ నాయకులు ఎలాంటి ఉచిత కార్యక్రమాలు చేయరు అని మేధావులు వెల్లడిస్తున్నారు.

గెలిచారని ఒకరు. ఓడారని ఒకరు ప్రజలకు దూరం..

ఎన్నికల్లో అధికారం దక్కిందని ఒక్కరు ప్రజా సేవా కార్యక్రమాలకు దూరంగా ఉంటే, మరొక్కరు ఎన్నికల్లో ఓటమిపాలయ్యామని ప్రజలకు దూరంగా ఉంటున్నారని నియోజకవర్గ ప్రజలు విమర్శిస్తున్నారు. ఎన్నికల సమయంలో చెప్పిన మాటలకు, ప్రస్తుతం నాయకులు అవలంభిస్తున్న విధానాలకు ఎలాంటి పొంతనలేకుండా ఉంటుందని నియోజకవర్గ ప్రజలు మండిపడుతున్నారు. ప్రభుత్వం మారితే నియోజకవర్గ రూపురేఖలు మారుతాయని అభిప్రాయపడిన ప్రజలు మార్పు కోసం కోటి ఆశలతో ఓట్లు వేసి గెలిపించిన నాయకుడు తమకు అందుబాటులో ఉండటం లేదని తెలుపుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిన నాయకులు పూర్తిగా ప్రజలకు దూరంగా ఉండి ప్రతిపక్ష పాత్ర పోషించడం లేదని విమర్శలు సైతం వ్యక్తం అవుతున్నాయి.

## గడ్డిమందు సేవించిన వ్యక్తి మృతి..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** గడ్డిమందు సేవించి అత్మహత్యాయత్నం చేసుకున్న సిరిపురం మల్లయ్య(65) గురువారం అర్థరాత్రి చికిత్స పొందుతూ మరణించాడు.ఎల్లారెడ్డిపేట మండలం నారయణపూర్ గ్రామానికి చెందిన తనపొలం వద్ద గడ్డిమందు సేవించి అపస్మారక స్థితిలోకి వెళ్లగా సమాచారం అందుకున్న కుటుంబసభ్యులు వెంటనే ఎల్లారెడ్డిపేట మండల కేంద్రలో ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినా ముత్తయ్య ప్రాణాలు దక్కలేదు.సమాచారం తెలుసుకున్న మండల మున్నురుకాపు సంఘం అధ్యక్షులు వెంటనే ఆసుపత్రికి చేరుకుని చికిత్సకు సంబంధించి మెరుగైన వైద్యం అందించాలని కోరినప్పటికి ప్రాణాలు దక్కలేదు.మృతునికి బార్య,పిల్లలు ఉన్నారు.పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బిఆర్ఎస్ నాయకులు ఆస్తులు కాపాడుకోవడానికి కాంగ్రెస్ వైపు చూస్తున్నారు



**ప్రజాపక్షం / కోనరావుపేట :** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల నిమ్మపల్లి గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు గొట్టె రామచంద్రం, జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్ రావు ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. విద్యాసాగర్‌రావు ఎంపిగా ఉన్నప్పుడే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని, బోయినిపల్లి వినోద్ కుమార్ ఎంపిగా గెలిచినప్పటి నుండి ఎలాంటి నిధులు రాలేవని అన్నారు. కరీంనగర్ నుండి వరంగల్ వరకు నాలుగు లైన్ల రహదారి ఎంపి బండి సంజయ్ తీసుకోచ్చారని, రానున్న రోజుల్లో వినోద్ కుమార్‌ను బిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఒకరిని విమర్శించే ముందు అన్ని తెలుసుకుని మాట్లాడాలని వచ్చే ఎన్నికల్లో డిపాజిట్లు కూడా వచ్చే పరిస్థితి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్ రావు, బిజెపి నాయకులు వెలిశాల రవీందర్, చేకుట బాబు, కూసా శ్రీనివాస్, చీకటి మధుకర్, అబ్బసాని లక్ష్మి రాజం, ఇస్లావత్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జన జాతర సభను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/వేములవాడ:** తుక్కుగూడలో శనివారం జరగబోయే తెలంగాణ జన జాతర సభను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో గత అసెంబ్లీ ఎన్నికల ముందు గత ఏడాది సెప్టెంబర్ 17న తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ భారీ ఎత్తున విజయభేరి సభ నిర్వహించి ఆరు గ్యారెంటీలను ప్రకటించి తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి అధికారాన్ని హస్తగతం చేసుకుందని అన్నారు. శనివారం తుక్కుగూడలో నిర్వహించే జన జాతర సభ దేశానికే దిశా నిర్దేశం చేయనుందని చారిత్రాత్మకం కానుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎంత చిత్తశుద్ధి సంకల్పబలంతో అమలు చేస్తున్నాం అని, తెలంగాణ మాడల్ గా తుక్కుగూడలో ఏఐసీసీ నాయకత్వం స్పష్టమైన సందేశం ఇవ్వబోతుందన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని వేములవాడ,సిరిసిల్ల నియోజకవర్గం నుండి సుమారు 6000 మందితో జన జాతర సభకు తరలి వెళ్తున్నామని అన్నారు.దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు ఏకైక దిక్సూచి కాంగ్రెస్ మాత్రమేనని అన్నారు. రాష్ట్రంలో దేశంలో బడుగు బలహీన వర్గాలకు,పేద ప్రజలకు అండగా ఉండేది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు..దేశానికి కీలకమైన లోక్ సభ ఎన్నికలకు తెలంగాణ గడ్డమీద నుంచి కాంగ్రెస్ పార్టీ జంగ్ సైరన్ మోగించనుంది అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలకు ఇచ్చే భరోసాను ఈ వేదిక నుంచే విడుదల చేస్తారని, పార్లమెంటు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని సూచించారు.

# బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

**ప్రజాపక్షం/వేములవాడ:** దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా పార్టీలకతీతంగా ఈ ప్రాంతంలో ఉన్న నాయకులందరూ కలిసి బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొనడం శుభ పరిణామం ఉన్నారు. వారు చేసిన సేవలు ఈ తరానికి ఒక స్ఫూర్తిగా నిలిచేందుకు ఈ జయంతి ఉత్సవాలు తోడ్పడుతాయని అన్నారు. ఏప్రిల్ మాసంలో మహనీయుల జయంతులు జరుపుకోవడం గొప్ప విషయం అన్నారు.నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలన్నారు. జగ్జీవన్ రామ్ ఒక గొప్ప సంఘసంస్కర్త రాజకీయవేత్త సమాజంలో అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం కులరహిత సమాజం కోసం పోరాడిన ఒక గొప్ప పోరాట యోధుడు అని అన్నారు. రానున్న రోజుల్లో వారి ఆలోచన పూర్తిగా తీసుకొని పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తోడ్పడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎంపీపీ బండ మల్లేష్ యాదవ్, ఎంపీటీసీలు వెల్మ నర్సవ్వ బాల్ రెడ్డి, రంగు వెంకటేశం, బొడ్డు రాములు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉప అధ్యక్షుడు సాంగస్వామి



యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, రూరల్ మండల అధ్యక్షుడు వకూలాభరణం శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఎడపల్లి గంగరాజు, సంఘ సభ్యులు ఎడపల్లి అనిల్, తలారి రవి ఎడపల్లి మహేష్, తలారి సురేష్, ఎడపల్లి నాగరాజు, పాల్గొన్నారు.

# పట్టుబడిన దొంగలు

**ప్రజాపక్షం/ దండేపల్లి:** దండేపల్లి మండల కేంద్రంలో ఈ నెల 3వ తేదీన మల్లన్న ఆలయంలో జరిగిన దొంగతనం, అదే రోజున మండలంలోని అంబేద్కర్ చౌరస్తాలో షేక్ హాజీ అను వ్యక్తికి చెందిన ట్రాలీ ఆటో చోరికి గురైందని కేసులు నమోదు అయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసుకున్న లక్షెట్టిపేట సిఐ అల్లం నరేందర్, దండేపల్లి ఎస్ఐ స్వరూప్ రాజ్ సిబ్బందితో కలిసి కేసు విచారణ నిమిత్తం వాహనాల తనిఖీలు చేపట్టారు. శుక్రవారం దండేపల్లి మండలంలోని గూడెం అటవీ శాఖ చెక్ పోస్ట్ వద్ద చేపట్టిన వాహనాల తనిఖీల్లో అనుమానస్పదంగా వస్తున్న ఆటో ట్రాలీని గమనించి వాహనాన్ని తనిఖీ చేయగా అది దొంగతనానికి గురైన వాహనంగా గుర్తించి అదుపులోకి తీసుకోవడం జరిగింది. దీంతో వాహనంలో ఉన్న ఇద్దరు వ్యక్తులు తూర్పాటి కనకయ్య, (రేకుర్తి గ్రామం), కొత్తపల్లి మండలం, కరీంనగర్ జిల్లాకు చెందిన పత్తి కనకరాజు పట్టుకుని విచారించగ వారు చేసిన నేరం ఒప్పుకున్నారు. వారి వద్ద నుండి ఒక ట్రాలీ ఆటో, మల్లన్న ఆలయంలో చోరీ చేసిన సొత్తు , ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకుని వారిద్దరిని




అరెస్ట్ చేసి జైల్ కి పంపించడం జరిగిందని సిఐ నరేందర్, ఎస్ఐ స్వరూప్ రాజ్ వెల్లడించారు. వారిద్దరిని అరెస్టు చేయుటకి కృషి చేసిన సిబ్బందిని సిఐ అభినందిచారు.

# రాజకీయ పార్టీలు తమ మ్యానిఫెస్టోలలో చేర్చాలి..

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:** ప్రస్తుతం దేశవ్యాప్తంగా లోక్సభ ఎన్నికలు వస్తున్న తరుణంలో రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలలో పీపుల్స్ మేనిఫెస్టోలోని విద్యారంగా డిమాండ్లను చేర్చాలని కోరుతూ తెలంగాణ విద్యా పరిరక్షణ కమీటి ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కేంద్రంలోని పెన్షనర్స్ భవన్ లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ప్రొఫెసర్ కె.లక్ష్మి నారాయణ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తమ ఫాసిస్టు,కార్పొరేట్ ఏజెండాను ముందుకు తీసుకు వెళేందుకు నూతన విద్యా విధానం 2022,జాతీయ పార్టీ ప్రణాళిక ఫ్రేమ్ వర్క 2023 నువ్వు తీసుకువచ్చాయని ప్రైవేట్ సంస్థలకు పూర్తిగా స్వేచ్ఛనిస్తూ తమ విద్యను ప్రోత్సహిస్తూ విద్యా రంగంలో వ్యాపారీ కరణ కార్పొరేటీ కరణ కాషాయీ కరణలను వేగవంతం చేయడానికి ఈ విధానాలు తీసుకొచ్చారని ఇవి విమర్శించారు. అలాగే చారిత్రాత్మకంగా వివక్షకు గురైన అణిచివేయబడిన వర్గాలు అనుభవిస్తున్న రిజర్వేషన్లను తీసివేయడానికి ఇప్పుడు అమలులో ఉన్న సీనియారిటీ నియమాలను ఉల్లంఘించడానికి ఈ విధానాలు తోడ్పడేలా ఉన్నాయని భావించారు. అఖిల భారత విద్యా హక్కు వేదిక,తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీలు పేర్కొన్న పీపుల్స్ మేనిఫెస్టోలోని కొన్ని డిమాండ్లను వివరించారు.



**డిమాండ్స్:**

*నూతన విద్యా విధానం 2022,జాతీయ పాఠ్య ప్రణాళిక ఫ్రైమ్ వర్క్ 2023లను రద్దు చేయాలి.

*విద్య వ్యాపారీకరణ,కార్పొరేటీకరణ,కేంద్రికరణను, హిందుత్వీకరణను వెంటనే ఆపివేయాలి

*జ్యోతిష్యం, భూత వైద్య,వంటి అశాస్త్రయ కోర్సులను ప్రవేశపెట్టడం మానుకోవాలి

*విద్య ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లను ఎత్తివేసి విధానాన్ని కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలి

అలాగే ప్రమోషన్లలో సీనియారిటి విధానాన్ని తీసేసే విధానాన్ని కూడా మానుకోవాల.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త నిర్మల,డి.టి.ఎఫ్. జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర చారి,పి.డి.ఎస్.యు.జిల్లా అధ్యక్షుడు వి.మహేందర్,పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షుడు పి.కిరణ్,నాయకులు రాజరాం ఆదివాసీ,గిరిజన సంఘం నాయకుడు భీమ్ రావ్ పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ హాల్ టిక్కెట్లు డౌన్లోడ్ చేసుకోవాలి

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్)లో వచ్చే విద్యా సంవత్సరానికి గాను 6 నుండి 10వ తరగతులలో ప్రవేశం కొరకు ఈ నెల 7వ తేదీన (ఆదివారం) రోజు నిర్వహించనున్న ప్రవేశ పరీక్షకు సంబంధించిన హాల్ టిక్కెట్లు డౌన్ లోడ్ చేసుకోవాలని ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో ప్రవేశం కొరకు 733 మంది, 7వ తరగతికి 348 మంది, 8వ తరగతికి 248 మంది, 9వ తరగతికి 162మంది, 10వ తరగతికి 35మంది చొప్పున మొత్తం 1526 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఆదివారం ప్రవేశ పరీక్ష 6వ తరగతికి ఉ.10:00 నుండి మ.12:00 వరకు, 7 నుండి 10వ తరగతులకు మ.02:00 నుండి 4:00 వరకు నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు.

ప్రవేశం కొరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరూ http://telanganams.cgg.gov.in/ వెబ్ సైట్ నుండి హాల్ టికెట్ డౌన్ లోడ్ చేసుకోని పరీక్షకు సకాలంలో హాజరు కావాలని సూచించారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సంఘ సంస్కర్త



**ప్రజాపక్షం/లక్షెట్టిపెట్ :** మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సంఘ సంస్కర్త అని అంబేద్కర్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరి చిప్పకుర్తి నారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని రంగపేట్ మహారాజుల కాలనీలో ఏర్పాటు చేసిన స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత చరిత్రలో జాతీయ మహా నాయకుడిగా పేరుపొందిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ తరువాత భారత జాతీయ రాజకీయ రంగాల్లో చురుకుగా పాల్గొని గొప్ప సంఘ సంస్కర్త గా పేరుపొందిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని, ఆయన ఎస్సి, ఎస్టి, బిసి, ముస్లిం మైనారిటల అభివృద్ధి కొరకు పాటు పడిన గొప్ప మహానియుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మండల నాయకులు తోటపెల్లి మహేందర్, గ్రామ నాయకులు కలమడుగు నర్సయ్య, చొప్పదండి సత్తయ్య, సిసింద్రీ, మల్లేష్, వెంకటేష్, సతీష్, చిప్పకుర్తి కిషన్, శ్రీకాంత్, ప్రదీప్ పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మూడు సెల్ ఫోన్లు అప్పగింత




**ప్రజాపక్షం/ కాగజ్ నగర్ :** కాగజ్ నగర్కు చెందిన డాక్టర్ కర్రే వెంకటేష్కు చెందిన (వన్ ప్లస్ 11ఆర్) రూ. 30 వేల రూపాయల విలువ గల మొబైల్, మధు శైలేంద్ర (వివో వి 25) విలువ రూ. 30 వేల రూపాయల మొబైల్ ఫోన్, రవి కుమార్కు చెందిన (వన్ ప్లస్ నార్డ్ 2టి) విలువ రూ. 28 వేల గల సెల్ ఫోన్ లు పోయినట్లుగా కాగజ్ నగర్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని సిఇఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి బాధితులకు అప్పగించినట్లు సిఐ టి. శంకరయ్య తెలిపారు. కాగజ్ నగర్ టౌన్ పోలిస్ స్టేషన్లో బాధితులు ఫిర్యాదు ఇవ్వగా సిఐ ఆదేశానుసారం సిసిటిఎన్ఎస్ కానిస్టేబుల్ ఇ. నవీన్ సిఇఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి బాధితులకు శుక్రవారం సెల్ ఫోన్లు అప్పగించడం జరిగింది. సెల్ ఫోన్ లు దొరికిన తర్వాత యజమానులు ఆనందం వ్యక్తం చేసి పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కాగజ్ నగర్ టౌన్ సిఐ టి. శంకరయ్య మాట్లాడుతూ మొబైల్ పోయిన లేదా దొంగిలించబడిన బాధితులు తక్షణమే స్పందించి ఫిర్యాదు నమోదు చేస్తే మొబైల్ ట్రేస్ అవ్వడానికి ఎక్కువ అవకాశం ఉంటుందని తెలియజేశారు. మొబైల్స్ ట్రేస్ చేయుటలో ప్రతిభ కనబర్చిన సిసిటిఎన్ఎస్ కానిస్టేబుల్ నవీన్ను ప్రత్యేకంగా అభినందించారు.